


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  ఆదివారం 31-12-2023  సంపుటి : 06  సంచిక : 111  పేజీలు : 8  వెల : రూ 3-00

# అయోధ్య కోసం 550 ఏళ్లు వేచిచూశాం



**22న ఈ కల సాకారం కాబోతోంది**
**ప్రారంభం రోజు ఎవరూ అయోధ్యకు రావద్దు**
**23నుంచి ఎప్పుడైనా సంద్శించవచ్చు**
**అయోధ్యను ఆధ్యాత్మిక నగరిగా తీర్చిదిద్దుతాం**
**22న దేశవ్యాప్తంగా దీపావళి జరుపుకోవాలి**
**వాల్మీకి పేరుతో విమానాశ్రయం గర్వంగా ఉంది**
**అయోధ్య పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**

అయోధ్య,డిసెంబర్30( విభారె) : యావత్ ప్రపంచం అయోధ్యలో భవ్య రామాలయ ప్రారంభోత్సవం రోజు కోసం ఎదురుచూస్తోందని, జనవరి 22న జరిగి కార్యక్రమం లో పాల్గొనాలని అందరికీ ఉ ంటుందని, అయితే అది సాధ్యం కాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కొందరినే ఈ మహోజ్వల ఘట్టానికి ఆహ్వానించి నందున ఆరోజు రావాలని అనుకో వద్దని ప్రజలను కోరారు. లాంఛనంగా రామాలయం ప్రారంభం కాగానే ఎవరికి వారు తమ వీలును బట్టి వచ్చి భగవాన్ రామ్‌ను దర్శించుకోవచ్చని సూచించారు. అయోధ్యలో ప్రధాని పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక నుంచి 15,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభించారు. పలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి 22వ తేదీ చారిత్రక క్షణాల కోసం ప్రపంచం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోందని, సహజంగానే అయోధ్య వాసుల్లో మరింత ఎక్కువ ఉత్సాహం తొంగిచూస్తోందని అన్నారు. ఈ పుణ్యభూమిలోని అణువణువునూ తాను ఆరాధిస్తుంటానని, అందరి లాగే తాను కూడా రామమందిరం ప్రారంభమయ్యే ఘడియల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. 22న మరో దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అయోధ్యలో సుందర శ్రీరామ మందిర నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. తుది దశకు చేరుకున్న ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతు న్నాయి. ఈ తరుణంలో అయోధ్యలో పర్యటించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. అయోధ్య రామాలయం ప్రారంభోత్స వం రోజు జనవరి 22న దేశ ప్రజల ందరూ దీపావళి జరుపుకోవాలని ప్రధాని మోదీ పిలు పునిచ్చారు. ఆ రోజున సాయంత్రం ప్రతి ఇంట్లో దీపం వెలగాలన్నారు. అందుకే జనవరి 22 వ తేదీన అయోధ్యలో ఉండే రద్దీ కారణంగా భక్తులు ఎవరూ అయోధ్యకు రావొద్దని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆ తర్వాతి రోజు అంటే జనవరి 23 వ తేదీ నుంచి జీవితాంతం శ్రీరాము డిని దర్శించుకోవచ్చని మోదీ సూచిం చారు.



ప్రజలు ఎవరూ అయోధ్యకు వచ్చి ఇబ్బంది పడకూడదనే ఈ సూచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో ఆధు నిక హంగులతో పునరుద్ధరించిన రైల్వేస్టేషన్ తోపాటు మహర్షి వాల్మీకి ఎయిర్‌పోర్టును ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితమిచ్చారు.

# మంత్రి బొత్సఇంటి ముట్టడికి అంగన్‌వాడీల యత్నం

**పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డు పైన బైటాయింపు**
**పోలీసులతో తోపులాటలో ఒకరికి గాయాలు**
**మద్దతు తెలిపిన సిపిఎం, సిఐటియు నాయకులు**



విజయనగరం,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): అంగన్వాడీ లు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మంత్రి బొత్స ఇంటిని ముట్టించేందుకు వెళుతున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. అంగన్వాడీల పై రాష్ట్ర ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని లేదంటే తగిన గుణ పాఠం చెబుతామని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హేల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పైడి రాజు,ఎస్ అనసూయలు హెచ్చిం చారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు మీదుగా కోరాడ వీధిలో ఉన్న మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటికి వేలాదిమంది ర్యాలీగా చేరుకున్నారు. అప్పటికే డిఎస్పీ గోవిందరావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి అంగన్వాడీలు ను ఇంటి వరకు రానివ్వకుండా కొద్ది దూరంలో మంత్రి ఇంటి వైపు వెళ్లే రోడ్డు వైపు అడ్డుకున్నారు. దీంతో అంగన్వాడీలు రోడ్డు పై బైఠాయించారు. పోలీసులు నాయకత్వం రావాలని మంత్రి బొత్స ఇంటిలో లేరని కుటుంబ సభ్యులు ఉన్నారని తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాలో ఉన్నారని, ఆయనను రప్పించాలని డిమాండ్ చేశారు. సుమారుగా రెండు గంటలు పాటు అదే రోడ్డు పై బైటాయించారు. మంత్రి లేకపోతే కుటుంబ సభ్యుల ఎవరు ఉంటే వారికి వేము అందరం వెళ్లి వినతి పత్రం ఇచ్చి వెళ్ళిపోత మని తెలిపారు. పోలీసులు ససేమిరా అనడంతో అంగన్వాడీ కార్యకర్తలు పోలీసులను నెట్టుకుని ఇంటికి వెళ్లేందుకు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు అడ్డంగా పెట్టిన డివైడర్ ను తోసుకుంటూ ముందుకు వెళ్ళారు..దీంతో పోలీసులు 50 మంది నాయకులను వెంట తీసుకొని వెళ్ళి మంత్రి బొత్స సత్యనా రాయణ పిన్నమ్మకు వినతి పత్రం అందజేశారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అంతకు ముందు కోట జంక్షన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించడంతో నగరంలో భారీగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. బొత్స సత్యనారాయణ ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి.లక్ష్మి, అధ్యక్ష కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ, సి ఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు టి వి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ లు మాట్లాడుతూ అంగన్వాడీ లు గత 19 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అంగన్వాడీ ల డిమాండ్ల పరిష్కారం చేశామని చెప్పడం,తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. మేము ఏమి అదనంగా కోరడం లేదని,ముఖ్యమ ంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాల ని కోరుతున్నామన్నారు. అన్ని రకాల ధరలు పెరిగాయన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు ఇవ్వడంలేదని అన్నారు. అంగన్వాడీ లకు ఇస్తున్న గౌరవ వేతనం పిల్లలకు పెట్టాల్సి వస్తుందన్నారు. మా సమస్యలు పెద్ద సమస్యలు కాదు ,లక్షలు కోట్ల రూపాయ లు రాజకీయ నాయకులు, బడాబాబులు కు ఇస్తున్నారు మేము నిరంతరం ప్రజలకు చిన్న పిల్లలకి,గర్భినీలకు సేవలు అందిస్తున్నామన్నారు. సేవాభావంతో పని చేస్తున్న మాకు ప్రభుత్వం మా గురుంచి ఆలోచించా ల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నా మన్నారు. దేశంలో అనేక రాష్టాల్లో మనకంటే వేతనాలు ఎక్కువ చెల్లిస్తున్నారు మన ప్రభుత్వం ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు. ఎవ్వరూ లేనప్పుడు మా కేంద్రాలు తాళాలు పగలు కొట్టిన మీరు హక్కు ఎవరిచరని ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలు చేయాలని లేకుంటే అంగన్వాడీ లు ఆగ్రహానికి గురైన గత ప్రభుత్వాలు గతే మీకు పడుతుందని హెచ్చరించారు.

# అగ్రిగోల్డ్ బాధితులుకు న్యాయం చేయండి

**గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి**
**సిఎం జగన్‌కు లోకేశ్ లేఖ**



అమరావతి,డిసెంబర్30(( విభారె) ): తక్షణమే అగ్రిగోల్డ్ బాధితులకు సొమ్ములు చెల్లించి న్యాయం చేయాలని కోరుతూ..ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. మీరు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ విషయంలో మా టీడీపీ ప్రభుత్వంపైనా, నాపైనా చేసిన ఆరోపణలు, చిమ్మిన విషం మీరు మరిచిపోయుంటారు. కానీ మేము మరిచిపోలేదు. నాటి సీఎం వైఎస్ గారి పాలనలో పుట్టిన అగ్రిగోల్డ్ ఆయన హయాంలోనే స్కాం జరిగింది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ ఆస్తులు 21 వేల ఎకరాలు అటాచ్ చేసి, యాజమాన్యాన్ని అరెస్టు చేయించి, బాధితులకు న్యాయం చేసింది. అయినా మాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ప్రతిపక్షనేతగా హామీలిచ్చి గద్దెనెక్కాక మీరు చేసిన మోసంతో రోడ్డునపడిన అగ్రిగోల్డ్ బాధితులు యువగళం పాదయాత్రలో నన్ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఇస్తామన్న సొమ్ములేవని లోకేశ్ ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం డిపాజిటర్లకి ఇవ్వడానికి సిద్ధం చేసిన రూ.250 కోట్లు పంపిణీ చేయకుండా అడ్డుకుని తీరా అదే సొమ్ములో రూ.14 కోట్లు తగ్గించి 22 వారాల తర్వాత రూ.236 కోట్లే పంపిణీ చేశారని మండిపడ్డారు.

# ప్రజా సేవలకు ల్యాబ్ టాబ్ లు

**జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తాసిల్దారులు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వారి సేవలు మరింత విస్తృత పరిచేందుకు ల్యాప్టాప్ లు పంపిణీ చేసామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అధికారుల సమీక్ష అనంతరం తాసిల్దారుల సేవలను గుర్తించి నూతన సంవత్సర కానుకగా అన్ని మండలాల తాసిల్దార్లకు జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్యలు ల్యాప్టాప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల నూతన జిల్లాగా ఏర్పాటైనప్పటి



నుండి వసతులు, సిబ్బంది కొరత ఉన్నప్పటికీ తాసిల్దార్లు ప్రజలకు సర్వీసులు అందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులను నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేయడంతో పాటు ప్రముఖుల పర్యటనలకు అత్యవసర సేవలు అందించడంలో కూడా రెవెన్యూ అధికారుల పాత్ర కీలకమైందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తాసిల్దార్ లు మరిన్ని సేవలు ప్రజలు మెచ్చే రీతిలో అందించేందుకు ప్రతి మండల తాసిల్దార్ కు ల్యాప్టాప్ లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, దాసు అన్ని మండలాల తహశీల్దార్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# ఏపీలో ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం

**సిబిఐ విచారణ కోరుతూ..ప్రధాని మోడీకి పవన్ కళ్యాణ్ లేఖ**



అమరావతి,డిసెంబర్30 : ఏపీలో ఇళ్లనిర్మాణంపేరిటభారీ కుంభకోణం జరిగిందని, దీనిపై సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి ఆయన5పేజీలలేఖరాశారు వైకాపా పాలనలో భూసేకరణ పేరిట రూ.32,141కోట్లనిధులు దుర్వినియోగంచేశారు. ఇళ్లపట్టాలు, నిర్మాణంపై ప్రభుత్వం భిన్న ప్రకటనలు చేస్తోంది. సీబీఐ వంటి సంస్థలతో దర్యాప్తు చేయిస్తే వాస్తవాలు తెలుస్తాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు భూ సేకరణలో కీలకంగా వ్యవహరించారు. గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పూర్తిగా లబ్ధిదారులకు ఇవ్వలేదు. 6.68 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తయితే 86,984 మందికే ఇచ్చారు. ప్రభుత్వం తీరుతో మిగతా లబ్ధిదారులు విసుగుచెందారని పవన్ తన లేఖలో పేర్కొన్నారు. దీనిపై సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించాలని తన 5 పేజీల లేఖలో పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు, నిర్మాణంపై ప్రభుత్వం భిన్న ప్రకటనలు చేస్తోందని మండిపడ్డారు. పేదలకు సంబంధించి ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టు వ్యయం రూ.1,75,421 కోట్లు అయితే, ప్రభుత్వం మాత్రం రూ.91,503 కోట్లుగా చెబుతోంది. ఈ అంశంలో అనేక సందేహాలున్నాయి. ఇళ్ల విషయంలో ప్రభుత్వం **(మిగతా 2లో)**

# సంపాదకీయం

ఆదివారం 31-12-2023

## ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం !

ఈ ఏడాది కూడా ముగించేస్తున్నాం. ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం. ఈ యేడు పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయి. అయోధ్యలో రామాలయం పూర్తి చేసుకుని సంబాలు చేసుకోబోతున్నాం. ఇకపోతే.. దేశంలో పెద్దగా మాయలు, మంత్రాలు జరగేలదు. యధారాజా తథా ప్రజా అన్నచందంగా సాగింది. దేశం పెద్దగా ఏ రంగంలోనూ అభివృద్ధిని చూడలేదు. అయితే ధరలదాడి ఈ యేడాది కూడా సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేసింది. బియ్యం , కూరగాయలు, ఉల్లిపాయల ధరలు అమాంతంగా పెరిగాయి. ధలను కంట్రోల్ చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. ఓ వైపు కుప్పలు తెప్పలుగా ధాన్యం పండుతున్నా...ధరలుమాత్రం అందుబాటులో లేకపోవడం పాలకుల వైఫల్యాలకు పరాకాష్టగా మిగిలింది. పెట్రోల్ గ్యాస్, వంటనూనెల ధరలు దిగిరాలేదు. వ్యవసాయ చట్టాలు రద్దయినా రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. దేశంలో వనరులున్నా వాటిని ఉపయోగించు కోవడంలో విఫలం అవుతూనే ఉన్నాం. దిగుమతుల కారణంగా దేశంలో ధరలు తాండవిస్తున్నాయి. రూపాయి మారకం విలువ భారీగా పెరిగింది. దీంతో అమెరికాకు వెళ్లి చదవాలనుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇకపోతే నిరుద్యోగం బాగా పెరిగింది. బిజెపి రాజకీయంగా బలపడింది. కాంగ్ఎస్‌లో మాత్రం కొత్త ఆశలు పుట్టుకు వస్తున్నాయి. కా÷–పోట్లకు బాగా కలసివస్తోంది. ఒక్కో సంస్థ వారి ఖాతాల్లో చేరుతోంది. ఆదానీ, అంబానీల సంపద అనూహ్యంగా పెరిగింది. ప్రజల సగటు ఆదాయం పడిపోయింది. ధరలను అదుపుచేసే విషయంలో ప్రభుత్వం అచేతనంగా ఉండిపోయింది. విద్యా, వైద్య రంగం ఖరీదైన సరకుగా మారింది. అలాగే మాటలగారడీతో మభ్య పెడుతున్న ప్రధాని మోడీపైనా ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. పదేళ్లలో మోదీ సర్కార్ సాధించిన అభివృద్ధిపై ఇప్పటికే చాలా చర్చ జరిగింది. స్మార్ట్ సిటీలనుంచి మేక్ ఇన్ ఇండియాల వరకూ, అవినీతి నుంచి నల్లధనం నిర్మూలన వరకూ, అచ్చేదిన్ నుంచి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ వంటి నినాదాల వరకూ మోదీ అద్భుత ఫలితాలు సాధించి ఉంటే గనుక దేశ పరిస్థితులు మరోలా ఉండేవి. ఇవన్నీ పోయి ఇప్పుడు ఆత్మనిర్భరభారత్ నినాదం వచ్చింది. నినాదాలే తప్ప జనానికి ఒరిగేదేమీ కనిపించడం లేదు. మోడీ నినాదాలపైనా ప్రజల్లో విశ్వసనీయత సన్నగిల్లుతోంది. విపక్షపార్టీలన్నీ జతకట్టి ముందుకు సాగినా ఏమీ చేయలేని పరిస్థితికి మోడీ ఎదిగిపోయారు. ఇప్పటికిప్పుడు మోదీ స్థానంలో బిజెపి నుంచి వివిధ పక్షాలు ఆమోదించగలిగిన మరో ప్రత్యామ్నాయ నేత రంగంలోకి వస్తారనే ఆశలులేవు. మోదీ వైఖరి, స్వభావం, కక్షసాధింపు ధోరణి వల్ల ప్రతిపక్షాలే కాదు, స్వపక్షాలు కూడా ఆయనను వ్యక్తిగతంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకించే పరిస్థితి ఏర్పడింది. మోడీ తీసుకున్న నోట్లరద్దు, జిఎస్టీ నిర్ణయాల వల్ల కలిగిన దుష్పరిణా మాలను ప్రజలు ఇంకా అనుభవిస్తుంటే, దాంతో దేశానికి మేలు జరిగిందననే బూటకపు ప్రచారం చేసుకుంటున్నారు. ఇది కూడా ప్రజల్లోనే కాకుండా స్వపక్షంలోనూ వ్యతిరేకత వస్తోంది. అలాగే విపక్షాల్లో అనైక్యత కూడా మోడీకి కలసి వస్తోంది. అలాగే అవి పాలిస్తున్న రాష్ట్రాల్లో కూడా పెద్దగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి కానరా వడం లేదు. తెలుగు డబ్బుల పందేరంలో ఆయా రాష్ట్రాల సిఎంలు ఆరితేరారు. ఓట్లను కొల్లగొట్టే మాయజిత్తులపైనే రాజకీయాలు నడుస్తున్నాయి తప్ప అభివృద్ధికి కానరావడం లేదు. కనీసం రోడ్లను కూడా వేయలేని దౌర్భాగ్యంలో ఎపి ప్రభుత్వ పాలకులు ఉన్నారు. దేశంలో సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ నాయకులు విఫలం కావడం వల్లనే దేశం ఎప్పుడూ అస్థిరంగా మారుతోంది. అత్యధిక మెజారిటీతో బిజెపిని ప్రజలు రెండుసార్లు ఎన్నుకున్నప్పటికీ దేశంలో స్థిరత్వం సాధించడంలో, వివిధ రాష్ట్రాలను, ముఖ్యమంత్రులను, మెప్పించడంలో, అందరికీ ప్రయోజనకరమైన విధానాలను అమలు చేయడంలో మోడీ విఫలం అయ్యారు. ముఖ్యంగా దేశాన్ని ఒకే త్రాటిపైకి తేవడంలో సఫలం కాలేకపోతున్నారు. అందుకు కావల్సిన సామరస్య దృక్పథాన్ని అనుసరించే బదులు ఆధిపత్య ధోరణిని అనుసరిస్తున్నారు. అధికారమే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులను నాశనం చేయడం లక్ష్యంగా పనులు చేస్తున్నారు. ఉమ్మడి కార్యక్రమం ద్వారా, ఒకే ఎన్నికల గుర్తింపు ద్వారా, ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలన్న సంకల్పం కూడా కానరావడం లేదు. అందుకే విపక్ష శిబిరంలో పెద్దగా కదలికచూపడం లేదు. ఉచిత పథకాలను, డబ్బులు పంపిణీని అభివృద్ధిగా చూపుతూ పేదలను పేదలుగా మారుస్తున్నారు. వారికి పనిచేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఉపాధి రంగాలను అభివృద్ధి చేయలేకపోతున్నారు. నేతల్లో కొత్త ఆలోచనలు రావడం లేదు. మూసపద్ధతిలో సాగుతున్న పాలన కారణంగా ఈ నేతలతో నవీన భారత నిర్మాణం అసాధ్యమని చెప్పకతప్పదు. ప్రజలు ఆశిస్తున్న మార్పు కొత్త ఏడాదిలో అయినా కనిపిస్తాయన్న ఆశ లేదు. పాలనలో మార్పు రావాలి. ప్రజలకు డబ్బులు పందేరం చేసి ఓట్లు దండుకునే విధానాలు పోవాలి. ప్రజలు కూడా డబ్బులకు ఆశపడినన్ని రోజులు బతుకులు బాగపడవని గుర్తించాలి. ఓట్లవేటలో దేశాన్ని కుదేలు చేస్తున్నా రాజకీయ పార్టీలకు సమాధి కట్టాలి.

## బురద జల్లడం ఆపి..హామీలు కొనసాగించాలి

### మేం చేసిన మంచి పనులను ఆదరించాలి

నిజామాబాద్,డిసెంబర్ 30 : తెలంగాణ వ్యవసాయ విధానం, వ్యవసాయ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, కాళేశ్వరంతో ప్రయోజనాలను తక్కువ చేసిచూపడం సరికాదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఆస్తులను పెంచి ఇచ్చిన గనత కెసిఆర్‌దని అన్నారు.వ్యవసాయాభివృద్ధిపై కెసిఆర్‌కు ఉన్న విజన్ మరెవరకీ లేదన్నారు. అందుకు తెలంగాణ వ్యవసాయాభివృద్ధి నిదర్శనంగా నిలిచిందని అన్నారు. దేశంలో నీటివనరులు, అద్భుతమైన సారవంతమైన నేలలు ఉన్నాయని, వాటిలో బంగారు పంటలు పండించ వచ్చన్నారు. కానీ కెసిఆర్ లాంటి దమ్మున్న లీడర్ మాత్రమే అది చేయగలడని తెలంగాణలో నిరూపించారని అన్నారు. తెలంగాణలో నీటివనరులను సక్రమంగా వినయోగించడంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేసిందన్నారు. మిషన్ కాకతీయతో గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి జరిగిందన్నారు. చెక్‌డ్యామ్‌లతో నీటికి అడ్డుకట్ట వేసారని అన్నారు. ఇంకా జరగాల్సిన అనేక ప్రాజెక్టులు పూర్తిదశలో ఉన్నాయన్నారు. అయితే కొత్త ప్రబుత్వం కేవలం అభివృవ్ధిని మాత్రమే గుర్తించాలని అన్నారు. కక్షసాధింపు ధోరణి సరికాదాని అన్నాఉ. కాళేశ్వరం కావచ్చు..మిషన్ భగీరథ కావచ్చు..చేసిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు సరికాదన్నారు. ఇవన్నీకూడా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చేవే అని అన్నారు. నీటివనరులను సక్రమ వినియోగం విషయంలో బిఆర్‌ఎస్ పార్టీ ముందుకు వెళ్లిందని అన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం రైతులకు వరం లాంటిదని అన్నారు. అలాగే రైతులు ఏ కారణం చేత మరణించినా అండగా నిలిచేలా రైతుబీమా కొనసాగిన్నారు. దేశవ్యాప్తంగా దీనిని అమలు చేస్తే రైతులకు భరోసా దక్కుతుందన్నారు. ఇంత గొప్ప పథకం ద్వారా లబ్ధిపొందుతున్న తెలంగాణ రైతులు కెసిఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. నీటితీరువాను రద్దు చేయడం కూడా తెలంగాణలో మాత్రమే జరిగిందన్నారు. సమగ్ర నీటి విధానం అమలయితే దేశంలోని రైతులు ప్రపంచానికి అన్నం పెడతారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల కష్టాలను తీర్చే దిశగా పని చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానాల మేరకు నడుచుకునే మక్కు ఉందని అయితేబురదజల్లే ప్రయత్నాలు నరికాదన్నారు. తమకన్నా గొప్పగా చేసి ప్రజలతో భేష్ అనిపించుకోవాలని వేముల సూచించారు. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలనే ఆలోచన ఎవరికీ రాలేదు. కేసీఆర్‌కు అంతటి గొప్ప ఆలోచన వచ్చిందన్నారు. దీనిని కాపీకొట్టిన మోడీ కూడా పిఎం కిసాన్ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, పుష్కలమైన సాగునీరు, మద్దతు ధరకు పంటల కొనుగోలు, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ ఇలా అన్నీ కేవలం తెలంగాణలో మాత్రమే అమలయిన కార్యక్రమాలన్నారు. కెసిఆర్ దూరదృష్టితో నీటివనరులను అభివృద్ధి చేయడంతో భూగర్భ జలాలలు కూడా బాగా పెరిగాయన్నారు. తెలంగాణ మాడల్‌ను దేశానికి పరిచయం చేసిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. కాంగ్రెస్ తాము ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకు సాగాలని, ముందు వాటి సంగతి చూడాలని అన్నారు. మరింతగా అభివృద్ధి, సంక్షేమం చేసి చూపాలన్నారు.

## స్వార్థచింతన అనారోగ్య హేతువు ( ఆధ్యాత్మికం )

తిరుమల,డిసెంబర్30 స్వార్థం ఎంతటివారినైనా నీచస్థితికి చేరుస్తుంది. తమ ఆలోచనా శక్తిని దెబ్బీస్తుంది. ఉచ్చనీచాలు లేకుండా చేస్తుంది. ఇది మానవుడిలో పశుప్రవృత్తిని పెంచేలా చేస్తుంది. తనకు..తనవారికి మాత్రమే కావాలనే ధోరణి వాంఛనీయం కాదు. మానవజీవన పురోగతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి స్వార్థ గుణం పెద్ద అవరోధం. నిస్వార్థంగా చేసే పని కుటుంబానికి, సమాజానికి మేలు చేస్తుంది. స్వార్థ చింతన మనలను అథఃపాతాళానికి తొక్కి వేస్తుందని పురాణాల్లో ఎన్నో పాత్రల ద్వారా మనం తెలుసుకోవచ్చు. వికాసం జరగడానికైనా ముఖ్యమైన అడ్డంకి కాగలదు. ఎవరికైనా కొంత వరకూ స్వార్థం ఉండవచ్చు. ఆ స్వార్థం వారికి కొంతవరకు ఉపయోగపడచ్చు. కానీ.. ఆ గుణం ఎక్కడ శ్రుతి మించుతుందో అక్కడ మానవసంబంధాలు, మానవవిలువలు విధ్వంసానికి గురవుతాయి. భాగవతంలో కంసుని విషయంలో ఇదే జరిగింది. సోదరి దేవకీదేవిని, వసుదేవుని వారి వివాహానంతరం తానే సారథిగా మారి రథంలో తీసుకెళుండగా.. అశరీరవాణి మాటలు విన్న కంసుడు తన సోదరిని, వసుదేవుని సంహరించే ప్రయత్నం చేశాడు. చివరకు వారి వినతి కారణంగా బంధించాడు. తాను పూర్వం కాలనేమినని, తనను విష్ణువు సంహరించాడని తెలుసుకున్న కంసుడు విష్ణుద్వేషంతోనే తన జీవితాన్ని గడిపాడు. కన్న తండ్రినే కారాగారంలో బంధించి శూరసేన రాజ్యపాలన మొదలుపెట్టాడు. తాను మాత్రమే రాజుకావాలన్న స్వార్థం బాంధవ్యాన్ని కూడా విస్మరించేలా చేసింది. మిక్కిలి స్వార్థబుద్ధితో తమ తల్లిదండ్రులను, సోదరులను, ఒక్కోసారి పుత్రులను, అవసరమైతే స్నేహితులను, సఖీజానాన్ని కూడా వధించడానికి వెనకాడరు. అదే విషయాన్ని పోతన మహాకవి భాగవతలో వివరించారు. కేవలం తన స్వార్థం కోసం ఆత్మీయులను కూడా చంపాలన్న యోచన ఎంత అమానుషమో భాగవతం చెబుతుంది. పరమ స్వార్థపరుడు కనుకనే కంసుడు యదువంశీయులతో వైరం పెంచుకొని ఇతర రాక్షస రాజులు, బాణుడు, భౌముడు, జరాసంధుడు మొదలైన వారి సాయంతో వారితో కయ్యం కొనసాగిస్తూ వచ్చాడు. ప్రలంబుడు, బకుడు, చాణూరుడు, తృణావర్తుడు, అఘాసురుడు, ముష్టికుడు, అరిషుడు, ద్వివిదుడు, పూతన, కేశి, ధేనుకుడు మొదలైనవారిని ప్రయోగించడం అతనిలోని క్రూరత్వానికి పరాకాష్ట.

## భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయి




### ఆయన పేరుమీదే అంతరిక్ష పరిశోధనా కేంద్రం
### వర్ధంతి సందర్భంగా సంస్మరణ

ముంబై,డిసెంబర్30( ): భారత అంతరిక్ష పరిశోధనకు మూల పురుషుడు విక్రమ్ సారాబాయి. అందుకే ఈయన పేరుమీద అంటే విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఉంది. ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం. ఇది భారత ఉపగ్రహ కార్యక్రమానికి చెందిన అంతరిక్ష వాహనాలు శాటిలైట్స్‌ను తయారు చేస్తుంది. ఈ కేంద్రం కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉంది. ఈ కేంద్రం 1962 లో తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషనుగా మొదలైంది. 1971 డిసెంబరు 30న భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడైన డా. విక్రం సారాభాయ్ మరణం తర్వాత, ఈ కేంద్రానికి ఆయన పేరు పెట్టారు. ఈ కేంద్రంలోనే సౌండింగు రాకెట్లు, రోహిణి, మేనక లాంచర్లు, ఎస్సెల్వీ, ఏఎస్సెల్వీ, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్ 3 మొదలైన వాహక నౌకల రూపకల్పన కేంద్రమిది.విక్రమ్ సారాభాయి గత 1919 ఆగస్టు 12వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో జన్మించారు. వారి కుటుంబం ధనవంతులైన వ్యాపారస్తుల కుటుంబం. ఆయన తండ్రి అంబాలాల్ సారాభాయ్ అక్కడ పేరు పొందిన పారిశ్రామికవేత్త. ఆయనకు అక్కడ ఎన్నో మిల్లులు ఉండేవి. అంబాలాల్, సరళా దేవి దంపతులకు కలిగిన ఎనిమిది మంది సంతానంలో విక్రం సారాభాయ్ ఒకడు. తన ఎనిమిది మంది పిల్లలను చదివించడానికి విక్రం సారాభాయి తల్లి మాంటిస్సోరీ తరహాలో ఒక ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసింది. వీరి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉండటం మూలాన వారింటికి మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, మరియు జవహర్‌లాల్ నెహ్రూ మొదలైన ఎంతో మంది ప్రముఖులు తరచూ వస్తూ ఉండేవారు. వీరు విక్రం సారాభాయ్ వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం చేశారు. అహమ్మదాబాదులోని గుజరాత్ కళాశాలలో మెట్రిక్ విద్యను పూర్తి చేసుకున్న విక్రమ్ సారాభాయ్... తరువాత పై చదువుల కోసం ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లారు. 1940వ సంవత్సరంలో అక్కడ నాచురల్ సైన్సెస్‌లో, ట్రిపోస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం కావటంతో భారతదేశానికి తిరిగివచ్చిన విక్రమ్ సారాభాయ్... బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సర్ సీ.వీ.రామన్ పర్యవేక్షణలో కాస్మిక్ కిరణాలపై పరిశోధన మొదలుపెట్టారు.తదనంతరం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత 1945వ సంవత్సరంలో తిరిగి కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వెళ్లి పీహెచ్‌డీ పట్టాను సాధించుకుని 1947లో తిరిగి భారత్ చేరుకున్నారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినపుడు... భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమేగాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూకు వివరించి, ఆయనను ఒప్పించారు. ఆ పిమ్మట భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (ఐఎన్‌సీఓఎస్‌పీఏఆర్) సెంటర్‌ను ఆయన ఏర్పాటు చేశారు. తదనంతరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపచేసింది. 'భారత అంతరిక్ష రంగ పితామహుడు'గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగానూ అర్థవంతమైన పాత్ర పోషించగలగాలంటే, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పి, ఆ దిశగా కృషి చేసిన సారాభాయ్ 1971, డిసెంబరు 30వ తేదీన పరమపదించారు.

## కొత్త వేరియంట్‌తో అప్రమత్తత అవసం

### ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలి
### న్యూ ఇయర్, పండగల వేళ భౌతికదూరం పెరగాలి

న్యూఢిల్లీ,డిసెబర్30 : దేశంలో ఇప్పటికైతే ప్రమాదం లేదు. కొత్త వేరియంట్ జెఎన్–1 వన్ విస్తరిస్తున్న వేళ..పార్టీలు, పండగల్లో అప్రమత్తంగా ఉండడం అవసరం. ఏమీకాదులేదని అనుకుంటే.. భరోసాగా ఉంటామంటే కుదరదు. గతానుభవాలతో ప్రజలు ఎవరికి వారు జాగ్రత్తలు పాటించాల్సిందే. వచ్చే కొన్ని రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కరోనా కేసులు పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. కొవిడ్ కేసులు ఉధృతమవుతున్నా.. ఈ సంఖ్య తక్కువే అయినా గత ప్రమాద కాలాన్ని గుర్తించాలి. కొత్త వేరియంట్ భయాల నేపథ్యంలో ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కాపాడేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలి. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత పటిష్టంగా కార్యాచరణ చేయాలి. పేదలకు ఆహారధాన్యాలతో పాటు, వైద్యం కోసం పటిష్ట ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు పనులు లేకుంటే..బయటకు వెళ్లకుంటే వచ్చే పరిస్థితి ఇదే. మరోమారు లాక్‌డౌన్ ఆందోళనలు అప్పుడే ప్రచారం అవుతున్నాయి. పలు నివేదికలు చాలా ప్రమాదకరమైన వేరియంట్ ఏమికాదనీ, వ్యాప్తి అధికంగా ఉన్నా.. రోగిపై ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొంటున్నాయి. కేరళలో ఈ వేరియంట్ వ్యాప్తి అత్యంత వేగంగా కొనసాగుతోది. దీంతో కొత్త కరోనా వైరస్ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.ఈ అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో దేశంలో మరోమారు ఆస్పత్రులను బలోపేతం చేయాలి. కొత్త వేరియంట్‌కు అనుగుణంగా ఔషధాలను సిద్ధం చేయాలి. ఆక్సిజన్ సిలిండర్లను సిద్ధం చేయాలి. ప్రజలకు ధనరూపంలో కూడా అసవరమైన చర్యలకు ఉపక్రమించాలి. రాష్ట్రాలతో కలసి సమన్వయంతో ముందుకు సాగాలి. కేవలం హెచ్చరికలు చేసి ఊరుకుంటే సరిపోదు. పండగలు వస్తున్నందున ..న్యూ ఇయర్ వేడుకల సందర్భంలోనూ అప్రమత్తంగా ఉండేలా ఆంక్షలు విధించాలి. విచ్చలవిడిగా ప్రజలు గుమిగూడకుండా చేయాలి. ప్రజలను నిరంతరం చైతన్యం చేసేలా కార్యక్రమాలను రూపొందించాలి. అప్పుడే ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకోగలం. అలాగే ప్రజలు కూడా ఎవరికి వారు జాగ్రత్తలు పాటిస్తేనే వ్యాప్తి జరగదని గు÷–తించాలి. కరోనా వైరస్ కొత్త రూపాలను సంతరించుకుంటూ వేరియంట్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా అందుకు తగ్గట్లుగా మన శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పౌష్టికాహారంతో పాటు, జాగ్రత్తలు కూడా అవసరమేనని అన్నారు. దీని కారణంగా, కరోనా కారణంగా మరణాల సంఖ్య రోగుల ఆసుపత్రిలో చేరే సంఖ్యలను కూడా తగ్గిస్తుందని స్పష్టం చేశారు. వేగంగా పెరుగుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత కొత్త స్థాయిలకు చేరుకోలేదన్నారు. అదే సమయంలో, చాలా మంది తేలికపాటి చికిత్సతో కోలుకుంటున్నారని అన్నారు. వ్యాక్సిన్‌లు రక్షణగా ఉన్నాయని నిరూపిస్తున్నట్లు

## ప్రజాపాలనతో గ్రామాల్లో సందడేసందడి

### ఎక్కడ చూసినా దరఖాస్తుదారుల హడావిడి
### జోఉగా దరఖాస్తులను అందచేస్తున్న జనం

హైదరాబాద్,డిసెంబర్30 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమం గ్రామాల్లో ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రజలు సమస్యలపై స్పందిస్తున్నారు. ఇచ్చిన హామీలను పొందడానికి దరఖాస్తు చేసుకునేందుకు పోటెత్తారు. 5 గ్యారెంటీలకు సంబంధించి లబ్ది కోసం దరఖాస్తులు సమర్పించేందుకు ప్రజలు గ్రామ, వార్డు, డివిజన్ సభలకు పోటెత్తుతున్నారు. ఈ నెల 28 గురువారం నుంచి దరఖాస్తు స్వీకరణ పక్రియ ప్రారంభం కాగా, తొలి రోజు 7,46,414 అర్జీలు రాగా, రెండో రోజు రాష్ట్రవ్యాప్తంగా 8,12,862 అర్జీలు వచ్చాయి. జీహెచ్ఎంసీ, ఇతర కార్పొరేషన్లు, పట్టణాల్లో 4,89,000 దరఖాస్తులు రాగా, గ్రామాల్లో 3,23,862 అప్లికేషన్స్ వచ్చాయి. దరఖాస్తులు ఉచితంగానే ఇస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, కొన్ని చోట్ల కేంద్రాల సమీపంలో బయటి వ్యక్తులు రూ.20 నుంచి రూ.100కు ఫారాలు విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా కొందరు జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు సైతం అర్జీదారుల నుంచి వసూళ్లకు పాల్పడ్డారు. కానీ, జిరాక్స్ తీసిన దరఖాస్తులను అధికారులు తిరస్కరించడంతో ప్రజలు నిరాశ చెందారు. 'ప్రజాపాలన'లో భాగంగా ఉదయం 8 గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ సభలు నిర్వహిస్తున్నారు. అయితే, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కొన్ని చోట్ల పట్టణ ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచే జనం కేంద్రాల వద్ద క్యూ కడుతున్నారు. ఎక్కువ మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇవే కాకుండా గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలకు సైతం అధిక సంఖ్యలో అప్లై చేసుకుంటున్నారు. కొన్ని కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తాగునీరు కూడా ఏర్పాటు చేయలేదని వాపోయారు. కామారెడ్డి జిల్లా బీర్కూరులో దరఖాస్తులు కొరతతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల నిరక్ష్యరాస్యులు దరఖాస్తులు నింపలేకపోవడంతో కొందరు డబ్బులు తీసుకుని వాటిని నింపారు. దరఖాస్తులు నింపి అధికారులకు ఇచ్చే సమయంలో ప్రజల నుంచి పలు సందేహాలు వ్యక్తమయ్యాయి. రేషన్ కార్డు స్వగ్రామంలో ఉండగా, కుటుంబంతో హైదరాబాద్ లో ఉంటున్నామని, తాను ఎక్కడ దరఖాస్తు చేయాలనే సందేహం కొందరు వెలిబుచ్చారు.

# ఏపీలో పొత్తులు ఎందుకు

## ఎవరు గెలిచినా..బీజేపీయేగా...

విజయవాడ, డిసెంబర్ 30,ఏపీలో పొత్తుల సంగతి తేల్చాలని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. తెలుగుదేశం , జనసేన పార్టీలతో పొత్తులకు వెల్లాలని బీజేపీ నిర్ణయించుకుందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. సీట్ల అంశంపైనా చర్చలు జరుపుతున్నారని చెబుతున్నారు. ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు కానీ.. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకపోవడం వల్లనే బీజేపీకి ఎక్కువగా లాభం ఉంటుందన్న అభిప్రాయం మాత్రం గట్టిగా వినిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు ఏపీలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలు లేవు. ఏపీలో బీజేపీ బలంగా లేదని ఎవరు చెప్పారని.. ఏపీలో 25 మంది ఎంపీల్లో ఏ పార్టీ గెలిచినా బీజేపీ గెలిచినట్లేనని రాజకీయవర్గాలు సెటైర్లు వేస్తూంటాయి. ఇది నిజం కూడా. ఎందుకంటే ఏపీలో టీడీపీ, వైసీపీ పార్టీకి చెందిన ఎంపీలు బీజేపీకి వ్యతిరేకంగా లేరు. పార్లమెంట్ లో అన్ని విధాలుగా మద్దతిస్తున్నారు. జనసేన పార్టీకి ఎంపీలు లేకపోయినా సపోర్ట్ మాత్రం.. బీజేపీకే ఉంటోంది. అన్ని పార్టీలు బీజేపీకి మద్దతుగానే ఉన్నప్పుడు మరి బీజేపీ ఓ పార్టీతో పొత్తులకు వెళ్లాల్సిన అవసరం ఏమిటన్నది రాజకీయవర్గాలకు అంతుబట్టని విషయం. అయితే బీజేపీ తమ కూటమిలో ఓ పార్టీ ఉండాలని కోరుకుంటోందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 2014 సీన్ 2024 ఎన్నికల్లోనూ రిపీట్ అవుతుందా ? తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలు మళ్లీ కలుస్తాయా అన్నది గత ఏడాది కాలంగా పదే పదే ప్రచారంలోకి వస్తూనే ఉంది. కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు అవే సంకేతాలను సూచిస్తున్నాయి. ఆగస్టులో ఢిల్లీలో నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో విభేదాలను పక్కనపెట్టి ప్రధాని మోడీ టీడీపీ అధినేత చంద్రబాబుకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. సమావేశం ముగిసిన తర్వాత ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. దీంతో ఇద్దరు నేతల మధ్య విభేదాలు సమసిపోయాయని రెండు పార్టీల మధ్య పొత్తులు ఉంటాయన్న ప్రచారం అప్పట్లోనే మొదలైంది. 2014 ఎన్నికల్లో టీడీపీ-బీజేపీ-జనసేన కాంబినేషన్ హిట్ అయింది. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేసి అన్ని పార్టీలూ నష్టపోయాయి. టీడీపీ 23 స్థానాలకే పరిమితమైతే జనసేనకు ఒకే ఒక్క సీటు వచ్చింది. బీజేపీ ఒక్క శాతం ఓట్లే దక్కించుకుని నోటా కంటే తక్కువ స్థాయి పార్టీగా నిలిచింది. పవన్ కళ్యాణ్ అనుకున్న స్థాయిలో ప్రభావితం చేయలేకపోయారు. స్వయంగా తాను పోటీ చేసిన రెండు స్థానాల్లో ఓటమి చెందారు. 2019 ఎన్నికల తర్వాత బీజేపీ-జనసేన తిరిగి ఏకమయ్యాయి. టీడీపీ కూడా బీజేపీతో గ్యాప్ తగ్గించుకునే ప్రయత్నం చేసింది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ.. ఆ కాంబినేషన్ మళ్లీ వర్కవుట్ అవుతుందా..? అనే చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-బీజేపీ మధ్య ఉన్న కొద్దిపాటి సమస్యలు పరిష్కారం అవుతాయని.. కలిసే ఎన్నికలకు వెళ్తామని జనసేనాని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేస్తూ వ్తున్నారు. బహిరంగంగా చెప్పకున్నా.. టీడీపీ-బీజేపీ కలిసి ఎన్నికలకు వెళ్లేందుకు నిర్ణయం తీసేసుకున్నాయనేలా.. కొంత కాలంగా రాజకీయ ప్రచారం జరుగుతోంది. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనా విజయాల ప్రచారం కోసం నిర్వహించిన బహిరంగసభల్లో ఏపీ ప్రభుత్వంపై అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర విమర్శలు చేశారు.ఈ ఏడాదిలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సోము వీర్రాజును తప్పించి పురంధేశ్వరికి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఏపీ నేతల్లో కూడా స్పష్టమైన మార్పు కన్పిస్తోంది. నాయకత్వ మార్పు తర్వాత పొత్తుల అంశం, టీడీపీ అధినేత చంద్రబాబు మీద విమర్శలు తగ్గిపోయాయి. ప్రస్తుత ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి సీఎం జగన్ టార్గెట్ గా విమర్శలు చేస్తున్నారు. మరిది చంద్రబాబును పురంధేశ్వరి ఎక్కడా పల్లెత్తు మాట అనడం లేదు. పొత్తులపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత బీజేపీ సంపూర్ణ స్థాయిలో చంద్రబాబుకు మద్దతు పలికింది. ఆ కేసు విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయనప్పటికీ అరెస్టు చేసిన విధానాన్ని మాత్రం ఖండించారు. తెలంగాణ నేతలు కూడా ఖండించారు. కొంత మంది కేంద్ర నేతలు కూడా జగన్మోహన్ రెడ్డి తీరును విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఎన్టీఆర్ వంద రూపాయల నాణెం విడుదల సందర్భంగా ఎన్టీఆర్ కుటుంబసభ్యులంతా కలుసుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అదే సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా రావడం చంద్రబాబు, నడ్డా పక్కపక్కన కూర్చొని మాట్లాడుకోవడంతో ఏపీలో టీడీపీ, బీజేపీ మళ్లీ కలుస్తాయంటూ ప్రచారం జోరుగా సాగిందిఅయితే ఏపీలో ఏదో ఓ పార్టీతో పొత్తు పెట్టుకుంటే మరో పార్టీ వ్యతిరేకం అవుతుంది. ఆ పార్టీ ఇండియా కూటమి వైపు వెళ్లదని గ్యారంటీ లేదు. అందుకే రెండు పార్టీలతోనూ బీజేపీ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది. కానీ ఎన్నికలకు ముందు పొత్తులు పెట్టుకోవడానికే రెడీ అయినట్లుగా తెలుస్తోంది. వైసీపీ కూటమిలో చేరడనికి అంగీకరించదు. మద్దతు ఇవ్వడం వరకూ సిద్ధమే. ఆ పార్టీకి బీజేపీ ముఖ్యం కాదు..కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ముఖ్యం. రేపు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతారు. అంతే కానీ వ్యతిరేకించే అవకాశం ఉండదు. ఆ పార్టీ పరిస్థితి అలాంటిది. అందుకే ఓ పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉండాలని బీజేపీ గట్టిగా అనుకుంటోంది. గతం?ల ఎన్డీఏలో చేరిన పార్టీ.. వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నందున టీడీపీని కూటమిలో పెట్టుకోవాలన్న ఆలోచనకు వచ్చినట్లుగా తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## సెకండ్ జాబితా....
## ఇరవై మంది ఔట్

గుంటూరు, డిసెంబర్ 30,అసెంబ్లీ నియోజకవర్గాలపై సీఎం జగన్ విస్తృత కసరత్తు కొనసాగిస్తున్నారు. శుక్రవారం కూడా పలువురు నేతలు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు .సీఎం కార్యాలయా నికి వచ్చినవారిలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, విజయవాడ తూర్పు కన్వీనర్ దేవినేని అవినాష్ తదితర నేతలు వెళ్లారు.. అయితే, కొంత మంది వివిధ పనులపై వస్తుండగా.. కొన్ని సెగ్మెంట్లలో మార్పుల నేపథ్యంలో వీరి రాకకు ప్రాధాన్యత ఏర్పడింది.మ రోవైపు తాడేపల్లిలోని సీఎంవోకు వచ్చారు సహా ప్రకాశం మార్పు పై సీఎంతో చర్చించే అవకాశం ఉందనే చర్చ సాగుతో ంది.. బాలినేని శ్రీనివాసరెడ్డి చర్చలు జరపనున్నారట..

# బీజేపీకి ఆరు... పన్నెండు

విజయవాడ, డిసెంబర్ 30, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీలోనూ రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. టీడీపీ-జనసేన- బీజేపీ మధ్య మళ్లీ పొత్తులకు లైన్ క్లియర్ అవుతోంది. బీజేపీ కూడా తమతో కలిసివచ్చేలా ప్రయత్నిస్తామన్న పవన్ కల్యాణ్ దాదాపు ఒప్పించారు. ఇప్పటికే మూడు పార్టీల మధ్య పొత్తులపై సూత్రప్రాయ అంగీకరం కుదిరింది. త్వరలోనే ఢిల్లీ వెళ్లి తుదిదశ చర్చలు జరపనున్నారు జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్. టీడీపీ-జనసేన ఎక్కడ పోటీచేయాలో తమకు స్పష్టత ఉందని.. సంక్రాంతి తర్వాత ప్రకటన చేస్తామని ఇప్పటికే టీడీపీ నేతలు చెబుతున్నారు. బీజేపీతో సీట్లు సర్దుబాటు తర్వాతే అభ్యర్ధులను ప్రకటించే అవకాశం ఉంది.ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అన్ని పార్టీలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ దృష్టి పెట్టారు. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చనున్నట్లు సంకేతాలు పంపారు. మరోవైపు జగన్ ను గద్దె దించాలని చంద్రబాబు పవన్ తో చేతులు కలిపారు. తమ వెంట బిజెపి వస్తుందని నమ్మకంతో ఉన్నారు. కానీ బిజెపి నుండి ఆశించిన స్థాయిలో స్పందన లేదు. అయితే బిజెపిని ఒప్పించే పనిలో పవన్ పడినట్లు తెలుస్తోంది. జనవరి మొదటి వారంలో ఢిల్లీ వెళ్లి పవన్ బిజెపి అగ్రనేతలతో చర్చలు జరుపుతారని సమాచారం.పొత్తుకు బిజెపి రాష్ట్ర నాయకులు సుముఖంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే వారు హై కమాండ్ పెద్దలపై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో కూటమితో ముందుకు వెళితే సీట్లు, ఓట్లు పెంచుకోవచ్చని.. జాతీయ రాజకీయాల్లో మార్పుల దృష్ట్యా పొత్తు కీలకమని ఒప్పించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి ఒక ప్రతిపాదన వచ్చిందని.. కానీ సీట్ల విషయంలో ప్రతిష్టంభన నెలకొందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. పొత్తుకు బిజెపి హై కమాండ్ నుంచి సానుకూలత వచ్చిందని.. సంక్రాంతి లోగా సీట్ల సర్దుబాటు విషయమై తేల్చేయాలని బిజెపి పెద్దలు ఒక కృత నిశ్చయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కానీ తెలుగుదేశం పార్టీయే ఈ విషయంలో నాన్చుడు ధోరణి తో ఉందని తెలుస్తుండడం విశేషంఇప్పటికే పొత్తులో భాగంగా జనసేనకు 27 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్ సభ సీట్లు ఇచ్చేందుకు టిడిపి మొగ్గు చూపినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిని జనసేన నాయకులు ఖండిస్తున్నారు. 40 నుంచి 50 అసెంబ్లీ సీట్లు జనసేన డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. అయితే తాజాగా బిజెపి ఆరు లోక్ సభ సీట్లు, 12 అసెంబ్లీ సీట్లు కావాలని అడుగుతున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే ఇప్పటికే జనసేనకు అసెంబ్లీ స్థానాలు పెద్ద ఎత్తున సర్దుబాటు చేయాల్సి ఉండడంతో.. బిజెపి పరంగా అసెంబ్లీ సీట్లు తగ్గించుకోవాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అవసరమైతే లోక్ సభ స్థానాలు విషయంలో బెట్టు వీడుతామని.. కానీ అసెంబ్లీ స్థానాలు విషయంలో టిడిపికి విడిచి పెట్టాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. అయితే ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతి నాటికి పొత్తులపై ఫుల్ క్లారిటీ తేవాలని పవన్ భావిస్తున్నారు. అందుకే జనవరి మొదటి వారంలో ఢిల్లీ వెళ్తున్నారు. అగ్రనేతలతో కీలక చర్చలు జరపనున్నారు.

# ఏపీపీఎస్సీపై జోకులు... సర్వర్లు డౌన్

విజయవాడ, డిసెంబర్ 30,ఎన్నికల ఏడాదిలో వైసీపీ ప్రభుత్వం రెండు కీలక నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. ఇందులో గ్రూప్-2 కి సంబంధించి దరఖాస్తులు ఆన్ లైన్ లో స్వీకరిస్తున్నారు. గ్రూప్-1 దరఖాస్తుల ప్రక్రియ జనవరి-1 నుంచి మొదలవుతుంది. అయితే ఈ దరఖాస్తులు అప్ లోడ్ చేసే క్రమంలో ఉద్యోగార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అభ్యర్థులెవరైనా ఆన్ లైన్ లో దరఖాస్తు నింపాలంటే ముందుగా వన్ టైమ్ ప్రొఫైల్ రిజిస్ట్రేషన ప్రక్రియ పూర్తి చేయాలి. గతంలో పోటీ పరీక్షలు రాసినవారు ఆల్రడీ ఈ ుాఖఖీ పూర్తి చేసి ఉంటారు. కొత్తగా అప్లై చేసేవారు వారి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ని తొలిసారి పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. ఈ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వర్ స్లో అవుతోంది. ఫొటో, సంతకం అప్ లోడ్ చేసేందుకు కూడా ఎక్కువ సమయం పడుతోంది. ుాఖఖీ పూర్తి చేసిన తర్వాత అసలు అప్లికేషన్ నింపాల్సి ఉంటుంది. ఆ వివరాలను అప్లికేషన్ లో సరిపోల్చుకుంటూ స్థానికత ఖాళీ నింపాల్సి ఉంటుంది. జోన్ పరిధి కూడా ఇక్కడే డిక్లేర్ చేయాలి. వివిధ పోస్ట్ లకు సంబంధించి విద్యార్హతలను కూడా ఇక్కడే పేర్కొంటారు. ఈ తతంగం పూర్తయ్యాక ఫైనల్ గా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు కట్టే సమయంలో పదే పదే సర్వర్ స్లో అవుతోంది. ఆన్ లైన్ లో ఫీజు ట్రాన్సాక్షన్ పేజ్ ఓపెన్ అయ్యేలోపు సైట్ స్లో అవడంతో అప్లికేషన్ పూర్తి చేసేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి ుాఖఖీ పూర్తిచేసేందుకయినా, ఆ తర్వాత అప్లికేషన్ నింపేందుకయినా 10 నిమిషాల సమయం సరిపోతుంది. అన్ని సర్టిఫికెట్లు మన దగ్గర ఉంటే.. 10 నిమిషాల్లో అప్లికేష్ ప్రాసెస్ పూర్తి చేయొచ్చు. కానీ దాదాపు 3 గంటల సమయం పడుతుందని కొంతమంది అభ్యర్థులు చెబుతున్నారు. రాత్రి వేళ రద్దీ తక్కువగా ఉంటుందనే ఉద్దేశంతో అందరూ రాత్రి వెబ్ సైట్ ఓపెన్ చేస్తున్నారు. దీంతో రాత్రి కూడా సర్వర్ సమస్య తీరడంలేదు. బాగా పొద్దుపోయిన తర్వాత మాత్రమే సర్వర్ దరఖాస్తు నింపడానికి అనుకూలంగా ఉంటోంది. ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు ఇవ్వడమే ఆలస్యం. అందులో అప్లికేషన్ ప్రాసెస్ మరీ ఆలస్యం అవుతోందని నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు. కొంతమంది బహిరంగంగానే సోషల్ మీడియాలో తమ అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. అయితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ కామెంట్లు చేయడంలేదు. టెక్నాలజీలో ఎంత అభివృద్ధి చెందినా ప్రభుత్వానికి సంబంధించిన సర్వర్లు స్పీడ్ లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యమైన ఏపీపీఎస్సీ సర్వర్ అయినా స్పీడ్ గా ఉండాలి కదా అంటున్నారు. ఇకనైనా వెబ్ సైట్ నిర్వహణ విషయంలో ప్రభుత్వం చొరవ చూపితే బాగుంటుందని అంటున్నారు ఉద్యోగార్థులు. గ్రూప్-2 దరఖాస్తుల సమర్పణకు జనవరి 10 చివరి తేదీ. దీంతో చివరి రోజుల్లో రద్దీ మరింత పెరిగే అవకాశముంటుందనే అంచనా ఉంది. ఇకనైనా అధికారులు ఈ సమస్యకి పరిష్కారం చూపించాలంటున్నారు నిరుద్యోగులు.

# అటు పార్టీ.. ఇటు పాలన

విజయవాడ, డిసెంబర్ 30,ఒకవైపు పార్టీలో ప్రక్షాళన.. మరోవైపు.. పాలనపై ఫోకస్.. ఇదీ.. ఇప్పుడు.. సీఎం జగన్ ఫాలో అవుతున్న రూల్.. అవును.. ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గర పడడంతో సీఎం జగన్ డ్యుయల్ రోల్ పోషిస్తున్నారు. ఎన్నికలకు రెడీ అవుతూనే.. పాలనలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే.. పార్టీ పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్న జగన్.. వచ్చే రెండు నెలల ప్రభుత్వ కార్యక్రమాలకూ షెడ్యూల్ ఫిక్స్ చేసేశారు.తెలంగాణలో అధికార బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఏపీ రాజకీయాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దానికి తగ్గట్లే.. సీఎం జగన్ వ్యూహాలకు వేగంగా పదును పెడుతున్నారు. తెలంగాణలో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చకపోవడం వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలైందనే ప్రచారం జరిగింది. కొత్త అభ్యర్థులను నిలిపిన చోట బీఆర్ఎస్‌కు సానుకూల ఫలితాలు రావడమే అందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే.. సీఎం జగన్ కూడా పార్టీ పరంగా భారీ ప్రక్షాళన మొదలుపెట్టారు. మరో మూడు నెలల్లోనే ఏపీలో ఎన్నికలు ఉండడంతో ఏమాత్రం ఆలోచించకుండా స్పీడ్ పెంచారు. వైసీపీ ప్రభుత్వం.. ఏ రాష్ట్రం చేయని విధంగా సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోంది. కానీ.. అధికార పార్టీపై వ్యతిరేకత ఉందన్న ప్రచారం విస్తృతంగా సాగుతోంది. దాంతో.. సీఎం జగన్ అలెర్ట్ అయ్యారువాస్తవానికి.. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నట్టు పలు సర్వే సంస్థలు.. తమ నివేదికలను సీఎం జగన్‌కు సమర్పించాయి. సర్వే రిపోర్ట్‌ల ఆధారంగా.. చాలా చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను కొనసాగిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జగన్ గ్రహించారు. అందుకే.. చాలా చోట్ల ఎమ్మెల్యేలను మార్చడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా.. ఇప్పటికే.. 11 స్థానాల్లో అభ్యర్థులను మార్చేశారు. అప్పటినుంచి.. జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. అభ్యర్థుల విషయంలో ఓ అంచనాకు వచ్చిన సీఎం జగన్.. ఇవాళ, రేపట్లో ఏకంగా.. 50 నుంచి 60 స్థానాల్లో కొత్త ఇన్‌చార్జులను ప్రకటించనున్నట్లు రెండు రోజుల క్రితమే సంకేతాలు ఇచ్చారు. అనుమానం ఉన్న ప్రాంతాల్లో తగ్గేదేలే అన్నట్లు ప్రత్యామ్నాయంగా అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. అదే సమయంలో.. పలు సర్వేల్లో వ్యతిరేకత ఎక్కువగా ఉన్న ఎమ్మెల్యేలను పిలిపించుకుని జగన్ మాట్లాడుతున్నారు. ఇక.. సరిదిద్దులకోలేని పరిస్థితుల్లోనున్న ఎమ్మెల్యేలకు టికెట్ ఇవ్వలేనని జగన్ తేల్చి చెబుతున్నారు. టికెట్ ఇవ్వలేకపోతుండడంతో ప్రత్యామ్నాయంగా నామినేటెడ్ పదవులు ఇస్తానని సర్ది చెప్తున్నట్లు వైసీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఇదిలావుంటే? ఒకవైపు.. పార్టీలో సమూల ప్రక్షాళన చేస్తూనే.. మరోవైపు.. పాలనపైనా ఫుల్ ఫోకస్ పెట్టారు సీఎం జగన్. సరిగ్గా.. రెండు, మూడు నెలల్లో ఏపీలో ఎన్నికలు జరగనుండడంతో ప్రాలనపైనా దృష్టి సారించారు. ఇప్పటికే.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వైసీపీ ప్రభుత్వం.. జనవరిలో ప్రధానమైన నాలుగు కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. తాజాగా.. తాడేపల్లి నుంచి జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవంతోపాటు పలు కార్యక్రమాలపై కలెక్టర్లతో చర్చించారు సీఎం జగన్. ఆయా కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. వైయస్ఆర్ పింఛను కానుక జనవరి 1 నుండి 8 వరకు, ఆసరా జనవరి 23 నుండి 31వరకు, చేయూత ఫిబ్రవరి 5 నుండి 14 వరకు, జనవరి 19న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఉంటుందన్నారు.



# విశాఖ పార్లమెంట్ కు అంబటి



విశాఖపట్టణం, డిసెంబర్ 30, భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో లాంఛనంగా చేరారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేయడం కూడా కన్ఫామ్ అయిపోయింది. అయితే, ఆయన గుంటూరులో పర్యటిస్తుండగా అక్కడి నుంచే పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ, అందరూ అనుకుంటున్నట్లుగా గుంటూరు కాదు.. మరో ముఖ్యమైన స్థానానికి రాయుడు పేరును పార్టీ పరిశీలిస్తోంది. వైసీపీ సోర్సుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఆయన్ను వైజాగ్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయించే విషయాన్ని పరిశీలిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన రాయుడు కుటుంబం ఎన్నో ఏళ్లుగా హైదారాబాద్‌లోనే స్థిరపడింది. రాయుడు వైఎస్సార్సీపీ నేతలు చర్చలు సాగిస్తున్నప్పుడే ఆయన గుంటూరు జిల్లాలోని ఏదో ఒక అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తారని వినిపించింది. పెదకూరపాడు, పొన్నూరు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో అంబటి పోటీ చేసే అవకాశం ఉందనుకున్నారు. ఆయన కూడా ఈ నియోజకవర్గాల్లో పర్యటించారు. వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి మాత్రం మరో విధంగా ఆలోచించారు. అంబటిని వైజాగ్ పార్లమెంట్ బరిలో నిలపాలని అనుకుంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే అంబటి రాయుడుకు చెప్పారని.. ఆయన కూడా అందుకు ఆసక్తిగానే ఉన్నారని పార్టీ ముఖ్య నేతల ద్వారా తెలిసింది. అంబటి రాయుడు వంటి సెలబ్రెటీని అసెంబ్లీకి కాకుండా పార్లమెంట్ కు వాడుకుంటే ఉపయోగం ఉంటుందని జగన్ ఆలోచన. గుంటూరు పార్లమెంట్ స్థానానికి కూడా వైఎస్సార్సీపీకి ఇప్పుడు సరైన అభ్యర్థి లేరు. కిందటి సారి గుంటూరు పార్లమెంట్‌కు పోటీ చేసిన మోదుగుల వేణుగోపాలరెడ్డి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పనిచేయ డం లేదు. ఆయనకు పార్లమెంట్ సీటుపై ఆసక్తి ఉందో లేదో తెలీదు. కాబట్టి అంబటి రాయుడు కూడా గుంటూరు పార్లమెంట్ స్థానానికి సరైన అభ్యర్థే. కానీ పార్టీ అధిష్టానం మాత్రం ప్రస్తుతానికి వైజాగ్ పైనే దృష్టి పెట్టింది. విశాఖపట్నంలో రాయుడును బరిలోకి దింపడానికి ముఖ్య కారణం ఉంది. విశాఖ వైఎస్సార్సీపీకి చాలా ముఖ్యమైన సీటు. మొదటి నుంచీ కూడా జగన్ మోహనరెడ్డి వైజాగ్‌పై తన ఇష్టాన్ని చూపుతున్నారు. స్వయంగా తన తల్లి విజయమ్మను 2014లో పోటీ చేయించారు. ఈ ప్రభుత్వం రాజధానిని వైజాగ్‌కు మార్చేందుకు సన్నాహకాలు చేసింది. కోర్టు అడ్డంకులు లేకుంటే రాజధాని షిఫ్టింగ్ కూడా అయిపోయేదే. అనేక రకాలుగా విశాఖ వైసీపీకి చాలా ముఖ్యమైన సీటు. కానీ ఇక్కడ ప్రత్యర్థి పార్టీ చాలా బలంగా ఉంది. రాష్ట్ర మంతటా 2019లో వైసీపీ సునామీ సృష్టించినా విశాఖ నగరంలోని నాలుగు సీట్లూ టీడీపీ గెలుచుకుంది. వైఎస్సార్సీపీ ఎంపీ కూడా చాలా తక్కువ మెజార్టీతో గట్టెక్కారు. అక్కడ గెలవాలంటే కచ్చితంగా జనాల్లో బాగా ప్రాచుర్యం ఉన్న వ్యక్తి కావాలి. అందుకే అంబటిని అక్కడ నుంచి బరిలోకి దింపే ఆలోచన చేశారు.

